తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
11 జూన్ 2026
పేజీలు : 8
Follow :



## 6వ డివిజన్‌లో నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ అర్బన్, జూన్ 10 (జనంసాక్షి) :**
కరీంనగర్ నగరంలోని 6వ డివిజన్ బొమ్మకల్ లో మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ బుధవారం రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "ఫిట్ ఇండియా" నినాదం స్ఫూర్తితో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఈ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో, మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని, యువతతో పాటు అన్ని వయస్సుల వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్ , మున్సిపల్ సిబ్బంది, వాకర్స్, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీ.శే. స్వర్గం సరోజన- రాజేశ్వరరావు స్మారకార్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

### టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన వొడితల ప్రణవ్



**హుజూరాబాద్, జూన్ 10 (జనం సాక్ష) :**
కమలాపూర్ మండలం ఉప్పల్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత లకు మంగళవారం బహు మతులు అందజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వ్యాపారవేత్త స్వర్గం రవి తన తల్లిదండ్రులు క్రీ.శే. స్వర్గం సరోజన- రాజేశ్వరరావు స్మారకార్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ లో వివిధ మండలాల నుంచి సుమారు 30 జట్లు పాల్గొన్నాయి. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో హుజూరాబాద్ జట్టు విజేతగా నిలవగా రన్నర్ ఆఫ్ ఉప్పల్ జట్టు నిలిచింది. విజేతలకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని, స్పాన్సర్ స్వర్గం రవిలు ఆకర్షణీయమైన ట్రోఫీలతో పాటు మొదటి బహుమతుగా బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతిగా రూ.25 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ...క్రీడల వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం సామాజిక నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. ఆటల వల్ల కండరాల బలం, గుండె ఆరోగ్యం, మెరుగైన రక్త ప్రసరణను అందిస్తూ ఒత్తిడిని తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. బృందం కృషితో కూడిన ఆటలు యువకుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ జట్టుగా పని చేసే నైపుణ్యాన్ని పెంచుతుందన్నారు. సీనియర్ నాయకుడు స్వర్గం రవి క్రీడలను ప్రోత్సహిస్తూ తన తల్లిదండ్రుల స్మారకార్థం టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయ మన్నారు. స్వర్గం రవి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రవీందర్, ఉప సర్పంచ్ సిద్ధార్థ, వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి

### ట్రాఫిక్ నియమాలు పాటించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రుద్రంగి, జూన్ 10 (జనంసాక్షి)**
ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా పక్కాగా వేరు చేయాలని, పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రుద్రంగి మండలం మానాలలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, ఆయిల్ పామ్, రోడ్డు భద్రత, నియమాలు, గిరిజన సంక్షేమ శాఖ పథకాలు తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మార్చి 6వ తేదీన ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ –2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు.బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.
గిరిజన సంక్షేమశాఖ ఆద్వర్యంలో యువతకు మార్కెట్ లో డిమాండ్ ఉన్న కోర్సులలో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నారని, 18 నుంచి 35 ఏండ్ల లోపు వారు పూర్తి వివరాల కోసం గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. యువత శిక్షణను సద్వినియోగం చేసుకొని.. ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.
పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటుతూ.. సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామస్థులందరికీ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మానాల గ్రామస్థులంతా ప్రభుత్వ బడికి కే పిల్లలను పంపిస్తామని తీర్మానించడంపై అభినందించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు కృషి చేస్తానని, ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, ప్రవేశాలు పెరగాలని పేర్కొన్నారు.
మానాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. మొక్కలు నాటాలని.. పచ్చదనం పెంచాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు దూరం చేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, అభివృద్ధి పనుల కోసం స్థానిక వనరుల నుంచి ఇసుక తీసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. స్థానిక తాగునీటి సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేస్తున్న కృషిని అభినందించారు. మారుమూల గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సభ నిర్వహణ పై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్పుద్దిన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సంగీత, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, మిషన్ భగీరథ, పోలీస్, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాల కంటే వేగం ముఖ్యం కాదు

**- హెల్మెట్,సీట్‌బెల్ట్ ధరిద్దాం - సురక్షితంగా ఇంటికి చేరుకుందాం**

**- పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**

**పెద్దపల్లి,జూన్ 10(జనంసాక్షి) :**
పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి.ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలి.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా, రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని హనుమంతునిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్-అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా నియమాలు,రోడ్డు సేఫ్టీ,హెల్మెట్ వినియోగం,సీట్‌బెల్ట్ ధరించడం,నిర్లక్ష్యపు డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ,పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం,గురువుల పట్ల భక్తి కలిగిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రస్తుతం మాదకద్రవ్యాల వ్యసనం యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని,డ్రగ్స్‌కు అలవాటు పడిన పిల్లల్లో ప్రవర్తనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని తెలిపారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి,ఉన్నతాధికారుల పర్యవేక్షణలో విస్తృత చర్యలు చేపడుతోందని తెలిపారు.యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని డీసీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్వేత, సర్పంచ్ మేదగోని శ్రీనివాస్, గ్రామ పాలకవర్గం ఆరోగ్య శాఖ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు, విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులు, నీటిపారుదల శాఖ అధికారులు,విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

### ఐటి మంత్రి శ్రీధర్ బాబుపై అమర్యాదగా మాట్లాడితే సహించం

**- కమ్మగోని చౌదరి గౌడ్ టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ కోఆర్డినేటర్**



**పెద్దపల్లి,జూన్ 10(జనంసాక్షి) :**
రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై వ్యక్తిగతంగా, అమర్యాదకరంగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజలు సహించబోరని టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరి గౌడ్ హెచ్చరించారు. బుధవారం పెద్దపల్లిలో చౌదరి గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన పుట్ట మధు తన రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇకపై శ్రీధర్ బాబుపై వ్యక్తిగత దూషణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరుకోబోమని, ప్రజల మధ్యనే గట్టి రాజకీయ సమాధానం ఇస్తామని హెచ్చరించారు. పుట్ట మధు హద్దులు దాటి వ్యవహరిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని చౌదరి గౌడ్ స్పష్టం చేశారు.



## ప్రజా సమస్యలపై పోరాడే కొమ్ము బాలన్న

**ముస్తాబాద్ జూన్ 10( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం చెందిన కొమ్ము బాలయ్య తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల తారక రామారావు వీర అభిమాని బాలన్న మండలంలో ఏ సమస్య వచ్చిన నేను ఉన్నానంటూ పరిష్కారం చూపిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తే ప్రజల సమస్యల పరిశీలిస్తూ ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగ నిలిచిపోతూ ప్రజల సమస్యలపై కొట్లాడే నాయకుని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గూడూరు సాకలి రమేష్ , కొమ్ము పద్మ, బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, కూర సావిత్రి, కోమ్మేట రాజు చుంచు బాబు, పరిదిపేట వెంకటేష్, ఎండి అన్వర్, వల్లెపు చందు, ప్రశాంత్, గుణశేఖర్, పాల్గొన్నారు.

## స్మైల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ ఎన్నికలు అధ్యక్షులుగా రాపల్లి శ్రీకాంత్ ఎన్నిక



**సిరిసిల్ల టౌన్ జూన్ 10 (జనంసాక్షి)**
స్మైల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ ఎన్నికల్లో అధ్యక్షులుగా రాపెల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ దిలీప్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బోడ రవీందర్ తెలిపారు. ఈ ఎన్నికలు సిరిసిల్లలోని లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరిగాయి. ఈ సందర్భంగా బోడ రవీందర్ మాట్లాడుతూ స్మైల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగినట్లు వివరించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 235 మంది సభ్యులకు గాను 190 మంది ఎన్నికల్లో పాల్గొని ఓటును వినియోగించుకున్నట్లు తెలిపారు. పోలింగ్ అధికారులుగా సుధాగోని సురేష్, సబ్బని ప్రకాష్ లు వ్యవహరించారన్నారు. ఇందులో జిల్లా బాధ్యులుగా గాజుల శ్రీనివాస్, వంకాయల కార్తీక్, మాదాసు రమేష్ లు ఉన్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో సభ్యులు, పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.



## పెట్రోల్. డీజిల్ .వంట గ్యాస్ .పెంచిన ధరలు తగ్గించేంతవరకు పోరాడుతాం( సిపిఐ)

**జగిత్యాల జిల్లా కోరుట్ల జూన్ 10జనంసాక్షి :**
పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ పెంచిన ధరలు తగ్గించేవరకు పోరాడుతాం సీపీఐ సామాన్య ప్రజలపై పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించేంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం హెచ్చరించారు భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఒక్క నెలలోనే అనేకమార్లు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా ఆందోళన కార్యక్రమం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం మాట్లాడుతూ భారతదేశంలో ఐదు జిల్లాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే అమెరికా ఇరాన్ మధ్య జరిగిన యుద్ధ వాతావరణము ఆసరా చేసుకొని పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానమని పేర్కొన్నారు పెట్రోల్ డీజిల్ పెరగటం వల్ల మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు కుటుంబ పోషణ కరువైపోయింది అని వివరించారు దానికి తగ్గట్టుగా పేదవాడికి కూలి రేటు పెంచడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేతలు ఇరుగురాల భూమేశ్వర్ సుతారి రాములు ఎండి ముఖం మునుగోరి హనుమంతు వెన్న మహేష్ కొక్కుల శాంత ఎన్నం రాధా ఎండి ఉస్మాన్ ప్రజానాట్యమండలి నాయకుడు లక్ష్మణ్ శ్రీ గాదా దేవదాస్ కిరణ్ శ్రీనివాస్ పిట్టల నారాయణ చిన్న వేణి దశరథం సాంబార్ మహేష్ మల్లాపూర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## కలప అక్రమ నిల్వలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడులు

**35 కలప దుంగలు స్వాధీనం..**

**అటవీశాఖ అధికారులకు అప్పగింత:టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్**

**గంభీరావుపేట జూన్ 10 (జనంసాక్షి);**
గంబిరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన చంద్రమౌళి తండ్రి బాలకిష్టయ్య తన ఇంటి ఆవరణలో అటవీ శాఖ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా 35 కలప దుంగలను నిల్వ ఉంచడాన్నా విశ్వసనీయ సమాచారం మేరకు టాస్కోఫోర్స్ సిబ్బంది అక్రమ కలప నిల్వలు, రవాణాపై మెరుపు దాడులు చేయగా గుర్తించిన 35 కలప దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ తెలిపారు.స్వాధీనం చేసుకున్న కలప దుంగలను తదుపరి చర్యల నిమిత్తం అటవీశాఖ సెక్షన్ అధికారి పద్మాలతకు అప్పగించినట్లు వెల్లడించారు.అక్రమంగా కలప నిల్వలు, రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలు అటవీ సంపద పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుళ్లు తిరుపతి, ఉమాపతి, రాజేష్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

### సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు!!!



**సుల్తానాబాద్,జూన్ 10(జనంసాక్షి) :**
ఇటీవల సుల్తానాబాద్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా పదవి బాధ్యతలను చేపట్టిన పొన్నమనేని రంజిత్ రావు ను బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత, ఉస్తం రవీందర్, యువ నేత పురం రమణ, లంక శంకర్ తదితరులు మర్యాదపూర్వకంగా తన చాంబర్లో కలిసి,బోకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కారం చేస్తారని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## రానున్న వర్షాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ప్రభుత్వ విప్ అండ్ ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి,జూన్ 10(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వార్డు కౌన్సిలర్లు మరియు మున్సిపల్ అధికారులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అండ్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మంచినీటి సరఫరా,ఎలక్ట్రికల్ మరియు శానిటేషన్ సిబ్బందితో వార్డులోని సమస్యలపై ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మీ ఇంటి చుట్టూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి వార్డులో వార్డ్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వీదిదీపాలు, త్రాగునీరు,శానిటేషన్ సక్రమంగా జరిగేలా చూడాలని ప్రతి కౌన్సిలర్ నెల రోజుల పాటు మీయొక్క వార్డులో ఉదయం జరిగే మున్సిపల్ పనులను పరిశీలించాలని చైర్మన్ నూగిల్ల మల్లన్న కూడ ప్రత్యేక శ్రద్ద వహించాలని అవసరమైతే నేను కూడ పాల్గొంటానని అప్పుడే మన పైన ప్రజలకు విశ్వాసం కలుగుతుందని అన్నారు అదే విధంగా వార్డ్ కౌన్సిలర్ ఏదైనా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లయితే అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు.అలాగే వార్డులో డార్క్ స్పాట్ ఉన్న చోట వీధి దీపాలు అమర్చాలని అధికారులను కోరారు ఈసందర్బంగా వార్డు కౌన్సిలర్లు వార్డులో అమృత్. 2 ద్వార నూతనంగా నల్ల కనెక్షన్లు ఇవ్వడం లేదని అమృత్.2 పనులు నత్త నడకన సాగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అమృత్.2 అధికారులను తీవ్రంగా మందలించి రెండు మూడు రోజుల్లో వార్డులో పనులు పూర్తి చేసి ఇంటిఇంటికి నల్ల నీరు అందించాలని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ అలీ,కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు,వార్డు ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ముగిసిన వార్డుల సభలు

## 4వ రోజు వార్డుల సభలో ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ నరేంధర్ రెడ్డి..

**కరీంనగర్ బ్యూరో, జూన్ 10 (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజల కార్యచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో " ప్రత్యేక వార్డుల సభలు" ఘనంగా ముగిసాయి. బుధవారం నాలుగవ రోజు భగత్ నగర్, సప్తగిరి కాలనీ, మంకమ్మతోట, విద్యానగర్, గోదాంగడ్డ, కాశ్మీర్ గడ్డ, జ్యోతి నగర్, ముకరాంపుర, వావిలాల పల్లి, భాగ్యనగర్, ప్రాంతాల పరిదిలోని 11,12,22,42,43,44,45,49,50,51,52,59,60,61,62,63,63,64 కు సంబంధించిన ప్రజలతో నగరంలోని రెవెన్యూ గార్డెన్ లో "ప్రత్యేక " వార్డుల సభ ఘనంగా జరిగింది. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,. సంబంధిత డివిజన్ల కార్పోరేటర్ల సమక్షంలో వార్డుల వారిగా ప్రజల సమస్యలు వాటి పరిష్కారం, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో నగరపాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోయే కార్యక్రమాలు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ విభాగాల వారిగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ... అవగాహన పరిచారు. నగరపాలక సంస్థ కు చెందిన టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలు చేపట్టే విధి నిర్వహణ కార్యక్రమాలతో పాటు పారిశుధ్య విభాగం లో చేపట్టే పరిశుభ్రత, సెక్రిగేషన్, పర్యావరణ పరిరక్షణ, సీజనల్ వ్యాదులు, ప్లాస్టిక్ నివారణ తదితర అంశాలపై ప్రజలను అవగాహన పరిచారు. వార్డు ఆఫీసర్ల అధికారుల వారిగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.



ఈ సంధర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేంధర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం... అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ దిశగా అడుగులు వేస్తుందన్నారు. ప్రజలకు రేషన్ కార్డుల మంజూరు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, తదితర పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కొత్తగా పెన్షన్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చి దన్నారు. కొత్త దరఖాస్తులను పరిశీలించి అర్హులకు పెన్షన్ అందించే ప్రక్రియ చేపట్టిందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్త శుద్దితో పని చేస్తూ.. ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేస్తుందని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ పేరుతో రెండు విడతలుగా ఇండ్లను మంజూరు చేసిందన్నారు. మొదటి విడుతలో నియోజకవర్గం కు 1500 ఇండ్లు మంజూరు చేయగా రెండవ విడుతలో 2000 ఇండ్లను మంజూరు చేసేందుకు సిద్దమైందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. ప్రజలు నగర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని చెత్తను నాలుగు పద్దతుల్లో వేరు చేయాలని వారు. నగరపాలక సంస్థ కు స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పూర్తైన రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన వాటా 70 కోట్ల రూపాయలను విడుదల చేసి అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్దం చేసింది తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాగస్వామ్యంతో నగరపాలక సంస్థ అభివృద్ధి కొసం అర్బన్ చాలేంజ్ ఫండ్ పథకంలో 840 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.

నగర వ్యాప్తంగా అంతర్గత రోడ్ల అభివృద్ధి కోసం 30 కోట్ల సుడా నిధులను కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ పాత గెస్ట్ హౌజ్ ను సుడా నిధులతో షాపింగ్ కాంప్లేక్స్, పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్ వేణు మాధవ్, సంబంధిత డివిజన్ల కార్పోరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అంబెడ్కర్ తాయ్స్ రాష్ట్ర అధ్యక్షులు గా సావనపెల్లి రాకేష్

**ఇల్లంతకుంట జూన్ 10(జనంసాక్షి )**



బుధవారం రోజు తెలంగాణ అంబేద్కర్ యువసేన (తాయ్స ) శంషాబాద్ హైదరాబాద్ లోని శ్రీనిది భవన్లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం అనంతరం తెలంగాణ అంబేద్కర్ యువసేన వ్యవస్థాపకులు, సలహా దారులు డాక్టర్ జి నర్సింగ రావు నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన సావనపెల్లి రాకేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా రాకేష్ మాట్లాడుతూ తన నియామకాని సహకరించిన రాష్ట్ర నాయకు లకు ధన్యవాదములు తెలుపుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సిద్ధాంతా లను, ఆయన ఆశయాలను తెలంగాణ రాష్ట్రం లో ప్రచారం చేస్తూ యువకులను చైతన్య వంతం చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు.

### టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**ఎల్లారెడ్డిపేట, జూన్ 10, (జనంసాక్షి) :**

ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలంలోని వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీయర్లు, లాయర్లు బుధవారం టిఆర్ఎస్ పార్టీలో జిల్లా ఇంచార్జ్ మజీద్, నాయకులు సయ్యద్ జావిద్, కదిరే భాస్కర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టిఆర్ఎస్ భవనంలో టిఆర్ఎస్ అధినేత కవితక్క, చేతులు మీదుగా కండువాలు కప్పుకొని భారీగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మజీద్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో చేరడానికి స్వచ్ఛందగా పలు పార్టీల కార్యకర్తలు, నాయకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అన్ని గ్రామాలలో ప్రజలు కవితక్క ప్రవేశపెట్టిన పాంచ జన్య పథకాలు చాల బాగున్నాయని ప్రజలందరు కవితక్క నాయకత్వాన్ని కోరుకుంటూ టిఆర్ఎస్‌ను ఆదరించడం జరుగుతుందన్నారు. కవితక్క తెలంగాణ రాష్ట్ర తొలి మహిళ ముఖ్యమంత్రి కాగానే ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు, రైతే రాజు పథకాలు, సామాజిక న్యాయం అమలు చేస్తానని రాష్ట్ర ప్రజలందరికి హామీ ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రజలందరు మార్పు కోరుకుంటూ తెలంగాన రక్షణ సేన పార్టీని ఆదరించాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ మజీద్ కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజవర్గ ఇంచార్జ్ గుంటుక సంపత్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ సుధాకర్ శర్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామ సభల నిర్వహణ

**ముస్తాబాద్ జూన్ 10 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలంలో ముస్తాబాద్, పోతుగల్, సేవల తండా , గన్నవారిపల్లె, గ్రామ ప్రగతి, అభివృద్ధిపై చర్చించుకోవడానికి ప్రత్యేక గ్రామ సభలు దోహద పడతాయని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కార్యాచరణ, ప్రణాళిక రూపొందించవచ్చని మండల అభివృద్ధి అధికారి లచ్చులు పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్-అలైవ్ తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.తమ మండల, గ్రామాల్లో ఉన్న అధికారులు శాఖల వారీగా ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారు అనే విషయాలపై సంపూర్ణ అవగాహన ప్రజలు కలిగి ఉండాలని అన్నారు. వర్షాకాల సన్నద్ధతపై అధికారులు సూచించిన విషయాలను ప్రజలు పాటించాలని ఎంపీడీవో అన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయడం గ్రామ పంచాయితీ బాధ్యత అని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయితీ వాహనానికి అందించాలని అన్నారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ వార్డులో చెత్తను వేరు చేసి కంపోస్ట్ షెడ్ కు తరలించే బాధ్యత ప్రతీ వార్డు సభ్యులు తీసుకోవాలని సూచించారు. మన ఆరోగ్యం పాడవకుండా ఉండాలంటే స్వచ్ఛందంగా ఈ సూచనలు పాటించాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్రమం తప్పకుండా నీటి ట్యాంకులను బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛమైన నీటి సరఫరా అందించే బాధ్యత అధికారులపై ఉంటుందని, నీటి సరఫరా, నిర్వహణ సక్రమంగా లేకపోతే ప్రజలు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పంటల వైవిధ్యంపై రైతులు వ్యవసాయ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలని, ఎల్నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు కలగకుండా ఉంటుందని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పత్తి, తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. ఆయిల్ పామ్ సాగు చేయడానికి మొక్కలకు, డ్రిప్ కు సబ్సిడీ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో అంతర పంటలను సాగు చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. వరిలో సన్న వడ్లను సాగు చేస్తే బోనస్ అందించడం జరుగుతుందని, సన్న వడ్ల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు.



అరైవ్ - అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతపై అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాల సంఖ్య నియంత్రించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ద్విచక్రవాహనం నడిపే ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. ప్రతీ నెల రోడ్డు భద్రత సమావేశాలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి అవసరమయ్యే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓ లకు ప్రజలు సహకరించాలని ఎమ్మార్వో ఫారుక్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శాల మేరకు ఈ ఈ నెల 25 వ తేదీ నుండి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు.

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు పర్యావరణ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు.

అనంతరం గ్రామంలోని నర్సరీ, కంపోస్ట్ షెడ్‌ను పరిశీలించారు. లక్ష్యానికి అనుగుణంగా మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. కంపోస్ట్ షెడ్‌ను పూర్తిగా వినియోగంలోకి తీసుకువచ్చి చెత్తను తప్పనిసరిగా నాలుగు విభాగాలుగా వేరు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ఫారుక్, ఎంపీడీవో లచ్చులు, గ్రామాల సర్పంచులు మండల వ్యవసాయ అధికారి అనూష, ఎంపీఓ వహీద్, జి పి ఓ లు, ప్రభుత్వ వైద్యాధికారి, ఏపీఎం ఆనంద్ కుమార్, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల పరిశుభ్రత కౌన్సిలర్ల దే బాధ్యత

**- వార్డు కౌన్సిలర్లు శ్రమదానం చేయాలి**

**- మాట ఇచ్చాము అభివృద్ధి చేపడుతున్నాము**

**- వర్షాకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు**





**సుల్తానాబాద్,జూన్ 10(జనంసాక్షి) :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులను నిర్విరామంగా చేపడుతున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 1,13,14,15 వార్డులలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా వార్డుల సభ పూసాలలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డు సభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వవిప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల కు ప్రజల సమస్యలపై నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. 100 రోజుల,హనీమూన్ ముగిసిందని సమస్యలపై దృష్టి సాధించాలని కాలనీలలో ఏ సమస్య లేకుండా చూడాలని నిత్యం కాలనీలలో పర్యవేక్షించాలని అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి శ్రమదానం చేయాలని, సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని , మున్సిపల్ పరిధిలో తాను ఐదు సార్లు వార్డులలో అధికారులు స్థానిక కౌన్సిలర్ల తో కలిసి పర్యవేక్షిస్తానని సమస్యలను ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఒకే చోట ఓటు విధానం ఎస్ ఐ ఆర్ కలిగి ఉండాలని వివిధ ప్రదేశాలలో ఓట్లు కలిగి ఉంటే అధికారులే తొలగిస్తారని తెలిపారు. ఇందిరమ్మ గృహాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారని గృహాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మరో మూడు విడుదలలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేకుల షెడ్డు కలిగి ఉన్న వారికి రేకులను తొలగించుకొని స్లాబు వేసుకుంటే మూడు లక్షల రూపాయలు అందించేందుకు కృషి చేస్తున్నారని వార్డు,కు 10 గృహాలు చొప్పున అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ గృహాలపై విద్యుత్ తీగలు ఉన్న మిడిల్ పోల్ తో పాటు ఇందిరమ్మ గృహాలకు ఫోలు, విద్యుత్ వైర్లను ఒక్క రూపాయి యజమానులకు ఖర్చు కాకుండా తాము ఏర్పాటు చేసి విద్యుత్ ను అందిస్తామన్నారు. వర్షాకాలంలో విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితిలో గృహాల సమీపన చెత్తాచెదారం నిల్వ ఉంచరాదని డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉండేలా కౌన్సిలర్లతో చర్చించి డ్రైనేజీలను శుభ్రపరిచే విధంగా ప్రజలు వ్యవహరించాలన్నారు.. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాలు పెరిగేలా చూడాలన్నారు. వార్డుల పరిశుభ్రత స్థానిక వాడు కౌన్సిల్ దేనని కౌన్సిలర్ పనిచేసే విధంగా ప్రజలు ఎప్పటికప్పుడు వారిని సంప్రదించాలన్నారు. కాలనీ ప్రజల కోరిక మేరకు 25 లక్షల రూపాయలతో స్థానిక రంగయ్యకుంట నుండి ర్యాకల్ దేవ్ పల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని రైతుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం త్వరలోనే చేపడతామన్నారు. రానున్న రెండు మూడు నెలల్లో అన్ని వార్డులలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. ప్రభుత్వం కూలి పని చేసుకుని జీవించే వారికి 33% వేతనము పెంచి అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రజలు ఎవరు సహజ మరణం చెందిన ఐదు లక్షల ప్రమాద బీమా అందించే యువసేనలో ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రతి ఒక్క పనినీ చేసి చూపిస్తున్నామని ఇందిరమ్మ గృహాలు, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం, రైతులకు సన్న వడ్లకు బోనస్ తో పాటు మక్కల కొనుగోలు రైతులకు సమృద్ధిగా నీరు అందిస్తూ ప్రతి పనిని చేస్తున్నామని ప్రతిపక్షాలకు తావు లేకుండా పనిచేస్తుంటే వారు దిక్కుతోచని స్థితిలో పడిపోయారని అన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ,ప్రస్తుత వర్షా కాలం దృష్ట్యా నాలాల పూడిక తీత,తడి చెత్త , పొడి చెత్త , హానికరమైన చెత్త పై అవగాహన కల్పించారు, ఇంకుడు గుంతల ఆవశ్యకత, సీజనల్ వ్యాదుల పై క్లుప్తంగా వివరించారు. అలాగే వర్షకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, త్రాగునీటి పరీక్షల నిర్వహణ తో పాటు ఇతర అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎండి బషీరుద్దీన్, పీహెచ్ సి వైద్యులు ఉదయ్ కుమార్, విద్యుత్ ఏఈ కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజురమేష్ మున్సిపల్ కౌన్సిలర్లు, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, సిద్ధ తిరుపతి, ఈర్ల స్వరూప శేఖర్, గాదాసు మంజుల రవీందర్ మెడికల్,ఎలక్ట్రిసిటీ,మెప్మా, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు ఆశలు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మత్తు రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి

**- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

పెద్దపల్లి,జూన్ 10(జనంసాక్షి) ం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి దర్గా ప్రాంగణంలో ఈగల్ ఫోర్స్,అటవీ శాఖ మరియు పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం,మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ శ్రీ బి. రామ్ రెడ్డి,ఏసీపీ జి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం,కుటుంబ వ్యవస్థ,సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయని వారు వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా చందపల్లి దర్గా ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్,ఈగల్ ఫోర్స్ సిబ్బంది,అటవీ శాఖ అధికారులు,సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,స్థానిక పెద్దలు,గంజాయి వినియోగదారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో ఖేతి బచావో భూసార పరిరక్షణ కార్యక్రమం

**సుల్తానాబాద్,జూన్ 10(జనంసాక్షి) :**

భూసార పరిరక్షణే ధ్యేయంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో,నిర్వహిస్తున్న ఖేతి బచావో భూసార పరిరక్షణ కార్యక్రమం బుధవారం మండలంలోని నీరుకుళ్ళ, గట్టేపల్లి, మియాపూర్, చిన్నబొంకుర్, తోగర్రాయ్ గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సభలో భాగంగా, రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ఆధారంగా వర్షభావా పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన జొన్న అపరాల పంటలు అలసంద, పెసర, మినుము, కంది వంటి పంటలు వేసుకోవాలని, నీటి వసతి ఉన్న దగ్గర వరిలో స్వల్పకాలిక రకాలైన కే ఎన్ ఎం 1638, జేజీఎల్ 1798, ఆర్ ఎన్ ఆర్ 15048, ఎం టి యు 1010, కే ఎన్ ఎం 118 రకాలను వేసుకోవాలని రైతులకు సూచించారు. భూసార పరిరక్షణ కొరకు మట్టి నమూనాను సేకరించి ఫలితాల ఆధారంగా సిఫారసు చేయబడిన ఎరువులు వాడాలని సూచించారు. వరి కొయ్యకాలు కలబెట్టకుండా తిరిగి భూమిలో కలియ దున్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పైడితల్లి, ఏ ఈ వోలు రవితేజ, ప్రశాంత్, పద్మ, ఆనందరావు రైతులు పాల్గొన్నారు.





## మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నాం

**ఒకటవ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్**

**సుల్తానాబాద్,జూన్ 10(జనంసాక్షి) :**

మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఒకటవ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ అన్నారు. బుధవారం సుగ్లాంపల్లి 1వ వార్డ్ లో రోడ్డు అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయి. ప్రజల సౌకర్యమే ధ్యేయంగా వార్డ్ అభివృద్ధి పనులు ముమ్మరం చేసి మీ కౌన్సిలర్ మీ కోసం - రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఒకటవ వార్డ్ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మత్తు/విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నట్లు,కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ ఆధ్వర్యంలో, ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత దుగ్యాల సంతోష్ రావు తదితరులున్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారీ

- నాటుసారా (గుడుంబా)తయారీ కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు
- అధికారులు చేరుకునే లోపే నిందితుడు పరారు
- అధిక మొత్తంలో తయారీ సామాగ్రి స్వాధీనం



**శంకరపట్నం జూన్ 10 జనంసాక్షి:** శంకరపట్నం మండలం కల్వల గ్రామ శివారులోని క్వారీగుట్ట ప్రాంతంలో నాటుసారా (గుడుంబా) తయారీ కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో వీణవంక గ్రామానికి చెందిన లోకిని స్వామి అనే వ్యక్తి అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అయితే అధికారులు చేరుకునేలోపే నిందితుడు ఘటన స్థలం నుంచి పరారయ్యాడు.దాడుల సందర్భంగా అధికారులు నేరస్థలంలో భారీ మొత్తంలో నిల్వ ఉంచిన 900 లీటర్ల నల్లబెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. అలాగే 20 లీటర్ల నాటుసారా, 5 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారీలో ఉపయోగిస్తున్న టీవీఎస్ మోటార్ సైకిల్‌ను అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటనపై నిందితుడు లోకిని స్వామిపై తెలంగాణ ప్రొహిబిషన్ యాక్ట్-1995 ప్రకారం కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ కె. నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాలో అక్రమ మద్యం తయారీ, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది రాజు, సతీష్, రాజేందర్ పాల్గొన్నారు.

## మహిళ ఆత్మగౌరవానికి భంగం..యువకుడి అరెస్టు

### కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు




**ఇల్లంతకుంట,జూన్ 10 (జనంసాక్షి):** ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించిన ఘటనలో ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం,ఈ నెల 7న రాత్రి రేపాక గ్రామానికి చెందిన రణం పోశవ్వ,ఆమె కుమార్తెలు ఇంటి బయట మంచంపై కూర్చొని ఉండగా అదే గ్రామానికి చెందిన జోగు మల్లేశం బూతు మాటలు మాట్లాడాడు.దీనిపై ప్రశ్నించగా మల్లేశం భార్య రాజవ్వ, కుమారుడు జోగు సందీప్ ఫిర్యాదుదారురాలి కుమార్తె రణం రేణుకతో వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు. ఈ క్రమంలో రణం రేణుకపై ఇటుకరాయితో దాడి చేయడంతో పాటు మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించినట్లు ఫిర్యాదు అందిందన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు,మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించిన ప్రధాన నిందితుడు జోగు సందీప్ (30)ను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మహిళలు,చిన్నారులపై జరిగే నేరాలను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తారని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై అశోక్ హెచ్చరించారు.



## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సునీల్ కుమార్

**కమ్మర్పల్లి జూన్ 10(జనంసాక్షి)** మండలంలోని హాసకొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్ తండ్రి ఇటీవల అనారోగ్య కారణంతో మరణించడంతో బుధవారం రోజున బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాజేశ్వర్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకొన్నారు .ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్,గ్రామ సర్పంచ్ నలిమెలి రేవతి గంగాధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల గంగారెడ్డి,ఏనుగు అశోక్, పడిగేల ప్రవీణ్,గోపిడి లింగారెడ్డి,మురళి,మహేందర్,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## జగదాంబ తాండ గ్రామసభలో సమస్యలపై చర్చ

**సిరికొండ, జూన్ 10 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని జగదాంబ తాండ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రవీందర్ రావు, సర్పంచ్ సుగుణ, గ్రామ కార్యదర్శి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శశాంక్, ఉపసర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్య నిర్వహణ, గ్రామ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు రవి నాయక్, బలరాం నాయక్, భాగ్య నాయక్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.




## నెహ్రూ రికార్డును అధిగమించిన మోడీకి అభినందనలు: బీజేపీ

### ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ప్యాట్ల నవీన్



**సిరికొండ, జూన్ 10 (జనంసాక్షి):** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అత్యధిక కాలం నిరంతరాయంగా సేవలందించిన నాయకుడిగా 4399 రోజుల పదవీకాలాన్ని పూర్తి చేయడం దేశానికి గర్వకారణమని బీజేపీ బీసీ మోర్చా మండల అధ్యక్షుడు ప్యాట్ల నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రికార్డును అధిగమించడం చారిత్రాత్మక ఘనత అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠ మరింత పెరిగిందని ఆయన అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే మోడీ సమర్థవంతమైన పరిపాలన అందించి ప్రజల విశ్వాసాన్ని పొందారని పేర్కొన్నారు. అవినీతికి తావులేని పాలన, సంక్షేమం?అభివృద్ధిని సమన్వయం చేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకుడిగా మోడీ నిలిచారని నవీన్ కొనియాడారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దే దిశగా మోడీ కృషి కొనసాగుతోందని, ఆయన నాయకత్వంలో భారతదేశం మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.






## వీణవంక యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక జూన్10 (జనంసాక్షి)** వీణవంక యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి,సర్పంచ్ మహాకళ ఉమ- శ్యాంసుందర్ రెడ్డి,హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ అన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీసులు ఆధ్వర్యంలో మండలంలోని కనపర్తి, హిమ్మత్ నగర్ గ్రామాల్లో స్థానిక సర్పంచ్లు మహాకళ ఉమ శ్యామ్ సుందర్ రెడ్డి,జడల శ్రీకాంత్ కలిసి బుధవారం గ్రామాలలో మొక్కలు నాటారు.అనంతరం వారు మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ రోజులలో యువత వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,వాటిని అరికట్టడానికి ప్రజలు ముందుకు రావాలని కోరారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరుగుతున్న పరిణామాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్లు బొందయ్య,మ్యాక శ్రీనివాస్,వార్డు సభ్యులు,పంచాయితీ కార్యదర్శిలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ 12 ఏళ్ల పాలన పూర్తయిన సందర్భంగా పిట్లం అయ్యప్ప గుడిలో

### ప్రత్యేక పూజలు :భాజపా మండల అధ్యక్షులు సాయి రెడ్డి



**పిట్లం జూన్ 10 (జనం సాక్షి)** పిట్ల మండల కేంద్రంలోని భారత ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు విజయవంతమైన సపరిపాలను పూర్తి చేసుకున్న సందర్భంగా పిట్లం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి మాట్లాడుతూ... దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం మరియు భారతదేశ ప్రగతి, ప్రజా సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత్ , యువత ఉపాధి అవకాశాలు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందని అన్నారు. భారతదేశ ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. అభివృద్ధి మరియు సుపరిపాలనకు కేంద్రం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కల్వకుంట్ల రాము, అభినయ రెడ్డి, నాగిరెడ్డి, బాలు, మోహన్ రెడ్డి, రవిచంద్ర, కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం అవసరం

● పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి.. ● గోదావరిఖని డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన డీసీపీ..



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారిలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌ను పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి సందర్శించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందు తున్న యువకులతో డీసీపీ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స విధానం గురించి వివరాలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్తించి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిని గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు 15 రోజుల పాటు డి-అడిక్షన్ సెంటర్‌కు పంపిస్తున్నామని తెలిపారు. అక్కడ వారికి వైద్య చికిత్సతో పాటు మాన సికంగా మార్పు తీసుకురావడానికి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అలాగే గం జాయి సేవించే వారిని గుర్తించి వారిని ఆ అలవాటు నుంచి దూరం చేస్తే సరఫరా కూడా తగ్గే అవకాశముం దని డీసీపీ అన్నారు. తల్లిదండ్రులు, పెద్దలు తమ పరిస రాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా లేదా సేవిసు న్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరా రు. పోలీసులు స్పందించి నిందితులపై కేసులు నమోదు చేసి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తారని, పాజిటివ్‌గా తేలిన వారిని డి-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స అందిస్తామని తెలిపారు. నిపుణులైన వైద్యుల సహాయం తో మత్తు బారిన పడిన వ్యక్తులు తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చే అవకాశం ఉందని, డ్రగ్స్ రహిత పెద్దపల్లి జిల్లాను నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని డీసీపీ రామ్ రెడ్డి కోరారు. ఈగల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, నార్కోటిక్ పెద్దపల్లి ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, రామ గుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వైద్య అధి కారులు, సిబ్బంది, గంజాయికి బానిసై డి-అడిక్షన్ సెం టర్‌లో చికిత్స పొందుతున్న వారితో కలిసి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా మొక్కలు నాటారు.

# పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపుపై సీపీఐ ఆందోళన

కరీంనగర్ కలెక్టరేట్ ముట్టడికి యత్నం.. చాడ వెంకటరెడ్డి సహా పలువురు అరెస్ట్



కరీంనగర్ టౌన్, జూన్ 10: ( జనం సాక్షి) పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్‌లో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ నిత్యావసరాల ధరలను పెంచుతోందని ఆరోపిస్తూ సీపీఐ నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ ముట్టడికి యత్నించారు. ఆందోళనకారులు నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సీపీఐ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకుడు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల జీవన వ్యయాన్ని మరింత పెంచిందన్నారు. ఇప్పటికే ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తమ పార్టీ పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఆందోళన సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టులకు ముందు నాయకులు కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారిని పోలీసు వాహనాల్లో తరలించారు. సీపీఐ నాయకుల అరెస్టుతో కలెక్టరేట్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. ధరల పెంపును ఉపసంహరించుకునే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని సీపీఐ నాయకులు స్పష్టం చేశారు.

# రెసిడెన్షియల్ విద్యాలయం పనుల్లో వేగం పెంచాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్



రుద్రంగి జూన్ 19 (జనంసాక్షి) రుద్రంగి మండలం గైదిగుట్ట తండాలో ట్రైబల్ వెల్ఫేర్ అఫ్ గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్) విద్యాలయం భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రుద్రంగి మండలం గైదిగుట్ట తండా ట్రైబల్ వెల్ఫేర్ అఫ్ గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్) భవన నిర్మాణ పనులు కొనసాగుతుండగా, బుధవారం జిల్లా కలెక్టర్ తరగతి గదులు, హాస్టల్ భవనం, ఇతర నిర్మాణ పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్, అధికారులు మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. పరిశీలనలో రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సంగీత, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉచిత నైపుణ్య శిక్షణా కోర్సులకు భారీ స్పందన

ఆర్జీ-1 ఏరియా అవగాహన సదస్సులో 400 మంది నిరుద్యోగ యువత నమోదు.. - జీఎం లలిత్ కుమార్..



గోదావరిఖని, జనంసాక్షి: స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఆర్జీ-1 ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వృత్తి విద్యా శిక్షణా కోర్సుల అవగాహన సదస్సు.. పేర్ల నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రామగుండం పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 400 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమానికి హాజరై తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

ఆర్జీ-1 ఏరియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డీ. లలిత కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో దేశంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా సామాజిక బాధ్యతలో భాగంగా స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు.

ప్రస్తుతం మార్కెట్‌లో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని సోలార్ టెక్నీషియన్, డ్రోన్ టెక్నాలజీ, గ్యాస్ కట్టింగ్ అండ్ వెల్డింగ్, కాస్మెటాలజీ, సెల్‌ఫోన్ మరియు సీసీటీవీ రిపేరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ మరియు డీటీపీ డిజైనింగ్ వంటి ఉపాధి ఆధారిత కోర్సులను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కోర్సుల ద్వారా యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడంతో పాటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను కూడా పొందగలరని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సింగరేణి ప్రభావిత గ్రామాలకు చెందిన యువతకు ఈ శిక్షణా కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం కూడా అందించనున్నట్లు వెల్లడించారు.

సదస్సులో కోర్సుల వివరాలు, శిక్షణ వ్యవధి, ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి రంగంలో ఉన్న అవకాశాలపై అభ్యర్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన యువత కోర్సులపై ఆసక్తి కనబరుస్తూ పెద్ద సంఖ్యలో నమోదు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, వీవీటీసీ మేనేజర్ మాధవరెడ్డి, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి రావుల దామోదర్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, ఏవీజీసీ హెడ్ దొంగ్రి రాకేష్, టీ-వర్క్స్ సోషల్ ఇన్నోవేషన్ అసిస్టెంట్ మేనేజర్ పనికంటి రాకేష్, సీనియర్ పీవోలు శ్రావణ్ కుమార్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సింగరేణి చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల యువత నుంచి విశేష స్పందన వ్యక్తమవుతుండటం గమనార్హం.

# విత్తన బంతుల ఉద్యమానికి ఎస్ఆర్ఆర్ కామర్స్ అధ్యాపకుని చేయూత

కరీంనగర్ టౌన్, జూన్ 10, ( జనం సాక్షి) కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో గ్రీన్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉద్యమంలా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. మల్లారెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా కళాశాల రూసా భవనం ఆవరణలో అల్లనేరేడు, ద్రాక్ష, వాటర్ ఆపిల్ మొక్కలను నాటారు. అలాగే కళాశాల చేపడుతున్న విత్తన బంతుల ఉద్యమానికి తన వంతు సహకారంగా రూ. 2,000లను కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. అదే రోజున డాక్టర్ మల్లారెడ్డి రెడ్ క్రాస్ సొసైటీలో జీవిత సభ్యత్వం తీసుకోవడం విశేషంగా నిలిచింది. మరోవైపు కెమిస్ట్రీ అధ్యాపకుడు ఏ. శంకరయ్య కూడా తన పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తన మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలను గ్రీన్ క్యాంపస్‌గా మరింత అభివృద్ధి చేయాలంటే అధ్యాపకులు తమ జన్మదినాల సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు.

విత్తన బంతుల ఉద్యమానికి సహకారం అందించిన డాక్టర్ ఎం. మల్లారెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కదారి సురేందర్ రెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. నితిన్, కామర్స్ విభాగాధిపతి టి. రాజయ్య, బోటనీ విభాగాధిపతి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, కెమిస్ట్రీ విభాగాధిపతి కెప్టెన్ రేల సంజీవ్, అటానమస్ సమన్వయకర్త, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త హర్‌జ్యోత్ కౌర్, అధ్యాపకులు డాక్టర్ కరుణాకర్, శంకరయ్య, డాక్టర్ ఆర్. రామకృష్ణ, డాక్టర్ అర్జున్, డాక్టర్ బి. నరేష్, అరవింద్, శిరీష, పడాల తిరుపతి, సీహెచ్ రాములు, ఐలయ్య, మల్లేశం, పూర్ణచందర్, ఎం. శిరీష, గౌతమి, రాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# చట్టం తన పని తాను చేసుకుంటుంది.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదు..!

**❍ రాష్ట్ర మంత్రిని ఏకవచనంతో సంబోధించడం సరికాదు ❍ పుట్ట మధుకర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల మండిపాటు**



**మంథని, ( జనంసాక్షి ) :**
చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం రామగుండంలో పూదరి సత్యనారాయణగౌడ్ అరెస్టు వ్యవహారంపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, సూరయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అజీమ్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాపాలనకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపైనా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని అన్నారు. చట్టబద్ధంగా పోలీసులు తమ విధులు నిర్వర్తిస్తున్నారని, దానిని రాజకీయ రంగు పులమడం సరికాదని పేర్కొన్నారు. పూదరి సత్యనారాయణగౌడ్‌ను పోలీసులు విచారణ నిమిత్తం స్టేషన్‌కు తీసుకెళ్లిన అంశాన్ని రాజకీయ వివాదంగా మార్చడం సరికాదన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, దీనికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు లేదా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో మంథని నియోజకవర్గంలో జరిగిన అనేక ఘటనల సందర్భంగా పోలీసులపై విమర్శలు చేయని పుట్ట మధుకర్, ప్రస్తుతం చట్ట ప్రక్రియ కొనసాగుతుండగా పోలీసులను లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. పూదరి సత్యనారాయణగౌడ్ అరెస్టు విషయంలో అందుబాటులో ఉన్న ఆధారాల మేరకే పోలీసులు చర్యలు చేపట్టారని తెలిపారు. మంథని కోర్టులో న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడంతో కేసును గోదావరిఖని కోర్టుకు బదిలీ చేసినట్లు తెలిపారు. కేసు పత్రాలు, ఎఫ్ఐఆర్ తదితర అంశాలను సక్రమంగా సమర్పించాలని మాత్రమే న్యాయమూర్తి సూచించారని, కేసును తిరస్కరించినట్లు ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పుట్ట మధుకర్ తనకు అనుకూలంగా ప్రచారం చేసుకోవడం తగదన్నారు. ఒకవైపు భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని, మరోవైపు దుర్భాషలాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులను అవమానించేలా మాట్లాడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఏకవచనంతో సంబోధించడం రాజకీయ సంస్కృతికి మంచిది కాదన్నారు. గత పదేళ్ల పాలనలో జరిగిన ఘటనలను ప్రజలు మరచిపోలేదని, ప్రస్తుతం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలను, అధికారులను భయభ్రాంతులకు గురిచేసే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని పుట్ట మధుకర్‌కు హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, విచారణ పూర్తయ్యే వరకు సంయమనం పాటించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, యువజన విభాగం మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామసభ తీర్మానం

## కొండాపూర్‌లో గ్రామస్తుల ఏకగ్రీవ నిర్ణయం

**సిరికొండ , జూన్ 10 (జనం సాక్షి):**
సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై చర్చించారు. గ్రామంలోని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి చదివించాలని గ్రామస్తులతో కలిసి ఏకగ్రీవంగా తీర్మానించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి విద్యే పునాది అని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగుల రాజేశ్వర్ గౌడ్, గ్రామ వీడీసీ ఆకుల జగన్, సామెల్, గ్రామ పెద్దలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని నిర్ణయించారు.

## మన ఊరి బడిబాట కార్యక్రమం



**ముస్తాబాద్ జూన్ 10 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పెండ్యాల మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాలి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఊరిలో మన పిల్లలు ప్రవేట్ స్కూల్ లకి పోకుండా మన ప్రభుత్వ పాఠశాలలో చేరాలని మన ఊరి బడి బాట ప్రోగ్రాంలో భాగంగా ఇంటింటికీ తిరిగి మన ప్రభుత్వ పాఠశాలలో వచ్చిన ర్యాంకులు సాధించిన విజయాలను వివరిస్తూ మనకు వున్న మనకు వున్న అత్యుత్తమైన ఉపాధ్యాయ బృందంతో కలిసి ప్రచారం చేయడం జరిగింది.ఈ బడి బాట కార్యక్రమం ర్యాలీలో కొండాపూర్ సర్పంచ్ మహేందర్ రెడ్డి , ఉప సర్పంచ్ పర్శ రాములు, చైర్ పర్సన్ లక్ష్మి ,రవీందర్ రెడ్డి , రాజేందర్ రావు, పురుషోత్తం, అంగన్వాడీ పల్లవి, లక్ష్మి హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులుగా దెబ్బడ రాజు

**ముస్తాబాద్ జూన్ 10 (జనం సాక్షి)** ముస్తాబాద్ పట్టణ మున్నూరు కాపు పటేల్ సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దబ్బెడ రాజును మున్నూరు కాపు మండల సంఘం అధ్యక్షులు బొప్ప నర్సయ్య ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శీలం స్వామి, మండల సంఘం మాజీ అధ్యక్షుడు మెంగని రాజు, మండల కోశాధికారి ఆది లక్ష్మణ్, బండి వెంకటయ్య, మెంగని బాలయ్య, దేవేందర్, రాజు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండలంలో ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**ఇల్లంతకుంట జూన్ 10(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో మండలంధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకొన్నారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ్ పదవులు అనుభవించాలని కోరుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మామిడి రాజు , రజిత వెంకటేశం, సునీత తిరుపతి ,వివిధ గ్రామ సర్పంచ్లు, మార్కెట్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## బాధిత విద్యార్థి కుటుంబానికి డా.రఘు10 వేల ఆర్థిక సాయం

**మెట్ పల్లి జూన్ 10 (జనంసాక్షి)**



అయిలాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి రాహుల్ మరణం బాధాకరమని డాక్టర్ రఘు అన్నారు. బాధిత కుటుంబానికి అయన సాను భూతి తెలిపారు. రాహుల్ మరణంతో దుఖంలో మునిగిపోయిన కుటుంబానికి అండగా నిలిచారు. రాహుల్ తల్లిదండ్రులను పరా మర్శించి, బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే రాహుల్ సోదరి చదువుకోసం అన్ని విధాలా అండగా ఉంటానని కూడా భరోసా ఇచ్చారు.

## జాతీయస్థాయి కర్ర సాము విద్యలో ప్రతిభ

**కోనరావుపేట(జనంసాక్షి):**



జాతీయస్థాయి కర్ర సాము సెమినార్, క్యాంపులో అత్యంత ప్రతిభ అవార్డును సన్ రైజ్ తైక్వాండో సెక్రటరీ, కోచ్ ఎం. శ్రీనివాస్ సొంతం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9, 10 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింహపురి నగరం (నెల్లూరు)లో కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కర్రసాము శిక్షణా శిబిరం, సెమినార్‌లో తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి ఎం. శ్రీనివాస్ కర్రసాము విద్య శిబిరం లో పాల్గొని,విశేష ప్రతిభ కనబరిచడం జరిగిందన్నారు. కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్‌ను కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ, మాస్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు రాజేందర్ మాస్టర్, ,మాస్టర్ రమేష్, దశరథం, అరవింద్ లు ఉన్నారు. ఈ ప్రతిభ కనబరిచిన శ్రీనివాసును తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి సంతోష్ అభినందించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు

**మెట్ పల్లి జూన్ 10 (జనంసాక్షి)**
మెట్ పల్లి పట్టణం లో సాజిద్, వాజిద్ ల తండ్రి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం రోజు బీడీ కాలనీ లోని వారి నివాసంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పరామర్శించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. వారి వెంట కిసాన్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్,వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## క్రమశిక్షణతో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని, విద్యార్థికి ప్రశంస పత్రం అందజేసిన సర్పంచ్ కవిత

**ముత్తారం జూన్ 10(జనంసాక్షి)**

మనిషి భవిష్యత్తును మార్చే శక్తి ఒక విద్యకే ఉంటుందని ఓడేడ్ సర్పంచ్ పోతిపెద్ది కవిత అన్నారు. బుధవారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా విద్యార్థి సోమరాపు రక్షిత 2025-26సంవత్సరంలో నిరంతరం పాఠశాలకు హాజరైవుతూ అత్యుత్తమ సమయపాలన పాటిస్తూ జిల్లాలో మొదటి స్థానం ప్రదర్శించిన సందర్భంగా99రోజుల ప్రణాళిక లో భాగంగా గ్రామ సభ కార్యక్రమంలో ఎంఈఓ హరి ప్రసాద్ తో కలసి ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని,ఆ దిశగా కష్టపడి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలో సమస్యలు ఉంటే నేరుగా సంప్రదిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్ పంచాయతీ కార్యదర్శి బుర్ల రాజేందర్,ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్,బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్,ఏ ఎస్సై దేవేందర్,వార్డు సభ్యులు పూదరి స్వప్న, కొలిపాక లక్ష్మి, పోలేవేన రవళి, నారెడ్ల రమేష్, దాసరి దామోదర్, జిపి వో కుమారస్వామి, బి ఎల్ వో లు రెడ్డి రజిత, మధుమతి, శిరీష, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నారాయణ రావు, ఆశా వర్కర్స్ సుజాత, సరిత తోపాటు తదితరులు పాల్గొన్నారు .

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**- తెలంగాణ పథకాలను కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు**

**- ఇందిరమ్మ చీరలను పంపిణీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, జూన్ 10 (జనంసాక్షి):**



ప్రజా ప్రభుత్వంలోఅర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11, 24 వార్డుల్లో గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక వార్డు సభ , వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో ప్రత్యేక గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ , వార్డు సభలో వర్షాకాల ముందస్తు చర్యలు, జల సంరక్షణ, వన మహోత్సవం, సురక్షిత తాగునీరు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా సంరక్షణ, వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. అనంతరం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. జగిత్యాల జిల్లా పొలస తరహాలో మగ్రిపల్లిలో 40 ఎకరాల్లో నిర్మాణం చేస్తున్నమని అన్నారు.. తద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు రూ. 150 కోట్లతో కొనసాగుతున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శంకు స్థాపన చేశారని గుర్తు చేశారు. మరో వెయ్యి ఏండ్ల పాటు ఆలయం ఉండేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని, దేశానికి రోల్ మోడల్ ఈ పథకమని పేర్కొన్నారు. సొంత ఇంటి కల నిజం చేసేందుకు రూ. 5 లక్షలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు సొంత ఇల్లు కల నిజం చేయడంతో పాటు ఎందరికో ఉపాధి మార్గం దొరుకుతుందని తెలిపారు. త్వరలో రెండో దశలో అర్హులకు ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, ఆర్డీవో కే ఎస్ బి కుమారి, కమిషనర్ లోకేష్ ,డీఎస్పీ శ్రీనివాస్,మండల ప్రత్యేక ఆఫీసర్ లక్ష్మి రాజం,మల్లారం సర్పంచ్ అర్పిత రెడ్డి, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

## గ్రామీణ ఉపాధి హామీ పనులు వ్యవసాయానికి అనుబంధం చేయాలి

**అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బండ రమేష్..**



**గంభీరావుపేట జూన్ 10 (జనంసాక్షి);**

గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేస్తామని పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం నేటికీ కార్యరూపం దాల్చలేదని జిల్లా అంబేద్కర్ సంఘాల ఉపాధ్యక్షులు, మాజీ వార్డ్ మెంబర్లపురం అధ్యక్షులు బండ రమేష్ అన్నారు ఆయన మాట్లాడుతూ, వ్యవసాయానికి ప్రధాన జీవాధారణమైన వ్యవసాయ కూలీలు, పెరుగుతున్న ఖర్చులు దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ పనులకు గ్రామీణ ఉపాధి హామీ పనులు అనుసంధానం చేయాలని ఆయన అన్నారు, దీనివల్ల రైతు ఖర్చు బారం తగ్గుతుందని, కూలీల కొరత ఏర్పడదని గంభీరావుపేట మండలం తో పాటు వివిధ గ్రామాలే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఎక్కువ పండించే వరి పంట కు కూలీల కొరత ఏర్పడకుండా రైతు భారాన్ని తగ్గించిన ఘనత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కు దక్కుతుందని ఆయన తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి గ్రామీణ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని రైతుల పక్షాన కోరుతున్నామని తెలిపారు దీనివల్ల రైతులకు భారీగా ఉపశమనం లభిస్తుందని అన్నారు గ్రామాల్లో కూలీల కొరత భారీగా డిమాండ్ పెరిగి రైతుల పైన అధిక భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

**○అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు.. ○మున్సిపల్ కమిషనర్ మనోహర్..**



**రాయికల్ జనం సాక్షి:**

విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. రాయికల్ పట్టణంలో "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం 10వ వార్డు లో "వార్డు సభ"ను మేరు సంఘ భవనంలో నిర్వహించారు. వర్షాకాలంలో ఏర్పడే ముందస్తు చర్యలు, తడి చెత్త -పొడి చెత్త సేకరణ, పర్యావరణ పరిరక్షణ,నీటి పొదుపు,ఇంకుడు గుంతల ఏర్పాటు, మహిళల సంరక్షణ,అరైవ్ -ఎలైవ్,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మహిళ గ్రూప్ సభ్యులకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేశారు. వార్డు లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. అనంతరం పదో వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్,పాలిటెక్నిక్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులను సాల్వతో ఘనంగా సన్మానించి కాలేజీ బ్యాగులను అందించారు. 10మంది చిన్నారులకు పలక,వాటర్ బాటిల్, స్లేట్ పెన్సిల్ బాక్స్ అందించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి,జూనియర్ అసిస్టెంట్ హరీష్, సుష్మ,వార్డు అధికారి ప్రత్యూష, నాయకులు మచ్చ శేఖర్, బాపురపు నరసయ్య, రాజీవ్, లింగంపల్లి సుభాష్,కాశవేణి రాజేష్, రాంప్రసాద్, గంగారెడ్డి, మల్లేష్, మెప్మా సుజాత ,అనూష, శ్యామల, అంగన్వాడి ఉపాధ్యాయులు ఉమా,పుష్పలత,ఏ ఎన్ ఎం ఫాతిమా,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇదెక్కడి సాంప్రదాయం

**○సందర్భం లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ**

**○తెలంగాణ సాంప్రదాయాన్ని విస్మరిస్తున్న ఎమ్మెల్యే**

**రాయికల్ జనంసాక్షి:**

ఇందిరమ్మ చీరల పంపిణీ అంటూ స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హడావుడి చేస్తున్నారని మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావసంత సురేష్ అన్నారు బుధవారం రాయికల్ పట్టణంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంత సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు పండుగలకు ఏదైనా ముఖ్యమైన పర్వదినం చూసుకొని చీరలు సారే పెట్టడం తెలంగాణ సాంప్రదాయం. కానీ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ సందర్భం లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ అంటూ నియోజకవర్గ మహిళలను ఆగమాగం చేస్తున్నారన్నారు. గత నాలుగు రోజుల క్రితం జగిత్యాల పట్టణంలో ఇందిరామ్మ చీరలు పంపిణీ చేస్తామని మహిళలను ఆధార్ కార్డు తీసుకొని రావాలని ఒక ఫంక్షన్ హాల్ లో గంటల తరబడి కూర్చోబెట్టి చివరకు పంపిణీ ప్రోగ్రాం రద్దు చేయించారు. చీరలు అంటే మహిళలకు అమితమైన ప్రేమ. మహిళల బలహీనతను పట్టుకొని ఇందిరమ్మ చీరలు ఆశ చూపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వసంత విమర్శించారు పండుగలు ఏమీ లేకుండానే ఇందిరమ్మ చీరల పంపిణీ ఏంటో దాని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ఎమ్మెల్యేకే తెలియాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు పేరు మార్చి ఇందిరమ్మ చీర పేరు పెట్టి పంపిణీ చేయడం మహిళలు గమనించారన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క పథకం సజావుగా నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రజలు తీవ్రమైన నిరసనతో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రజాసేవ ముసుగులో కోట్ల రూపాయల కాంట్రాక్టు పనులు చేసుకుంటూ అప్పుడప్పుడు ఇందిరమ్మ చీరలు అంటూ మహిళలు తన పేరును మరిచిపోకుండా జ్ఞాపకం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్ బర్కాం మల్లేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరంపెల్లి రాణి సాయి కుమార్ ఉదయశ్రీ నాయకులు రామపతి రావు రాజేందర్ గౌడ్ ప్రశాంత్ రావు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ సుపరిపాలన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



**చొప్పదండి, జూన్ 10 (జనం సాక్షి):**
నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బిజెపి పట్టణ రూరల్ శాఖల సంయుక్త సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూచొప్పదండి నియోజకవర్గం లోని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ద్వారా ఇటీవల కాలంలో ఆర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు జగిత్యాల కరీంనగర్ 4 లైన్లో జాతీయ రహదారి అనేక గ్రామాలకు ప్రధానమంత్రి సడక్ యోజన రోడ్లు అనేక గ్రామాలలో సిసి రోడ్లు పల్లె ప్రకృతి వనాలు స్మశాన వాటికలు గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు వంటి అత్యధిక కార్యక్రమాలు నరేంద్ర మోడీ పరిపాలన ద్వారానే గ్రామ సీమల్లో జరిగాయని ,మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా మరియు నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగిన మేళ్లను కార్యకర్తలు నాయకులు విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు.నెల రోజులపాటు కార్యకర్తలు పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని, స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పూర్తి గా విఫలం చెందిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఏ హామీని నెరవేర్చలేదని ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకున్నదని ఆయన వివరించారు.కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ , కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పెరిక శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ జిట్ట కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్ల గట్టయ్య గుండేడి శివశంకర్ ,మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్ము రమేష్ ఎడ్ల సురేష్, చల్ల అనుష్, ఉపాధ్యక్షులు గన్ను నరసింహారెడ్డి బద్దెనపల్లి రాజేందర్, సింగసాని కనకయ్య కార్యదర్శులు కాగిత సాయి, ఐద మారుతి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఏనుగు దామోదర్ రెడ్డి, కళ్లెం మనిష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి తోట కోటేష్, సింగిరెడ్డి భూమిరెడ్డి, రాపల్లి శ్రీనివాస్, తాటికొండ అనిల్ కుమార్, గుర్రం సమరసింహారెడ్డి, ఒరుగుల తిరుపతి, దయ్యాల శేఖర్, గుంట ఐలయ్య, వడ్నాల శశిధర్,, బైర మల్లేష్ బైక్ అండ్ రాజు,తాళ్లపల్లి రవి, అజయ్, నెల్లి అనిల్, మల్యాల మధు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్సై ని కలిసిన సర్పంచ్ శైలేందర్

**కమ్మర్పల్లి జూన్ 10(జనంసాక్షి)**
కమ్మరపల్లి మండల ఎస్సై గా బాధ్యతలు తీసుకొన్నా సిహెచ్.సతీష్ ను బుధవారం రోజున ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఏనుగుందుల శైలేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ నరేష్, అంబేద్కర్ మండల యువజన సంఘం అధ్యక్షుడు అడ్వకెట్ సుంకరి విజయ్,నజీర్,రవిరాజ్ కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా శైలేందర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని ఎస్ఐకి తెలిపారు. ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మండల ప్రజలందరూ కూడా చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ప్రజల రక్షణ భద్రత కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని,ఎల్లవేళలా శాంతిభద్రత పరీక్షిస్తామని పేర్కొన్నారు.

## బేతిగల్ గ్రామపంచాయతీ గ్రామ అభివృద్ధి పనులు చేసిన బిల్లులు చెల్లించాలంటూ సర్పంచ్ చొప్పరి సారమ్మ సారయ్య దంపతుల నిరసన

**వీణవంక జూన్ 10 (జనంసాక్షి)**



వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో అభివృద్ధి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు చేయరూ పైసలు రావు అంటూ బేతిగల్ సర్పంచ్ చొప్పరి సారమ్మ-సారయ్య దంపతులు వీణవంక మండల పరిషత్ కార్యాలయం ముందు బుధవారం రోజున నిరసన తెలిపారు.మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు బేతిగల్ సర్పంచ్ చొప్పరి సారమ్మ-సారయ్య దంపతులు చేసిన పనులకు బిల్లులు చెల్లింకుండా అధికారి ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ నిరసన తెలిపారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్ పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు నుండి గ్రామాభివృద్ధి కోసం పనులు చేయడం జరిగిందని,వాటికి ఎంబీ రికార్డులు చేసినప్పటికీ మండల ఎంపీఓ పట్టించుకోకుండా బిల్లులు రానీయకుండా తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధి కొరకు గ్రామంలో మంచినీరు కలుషితం కాగా గ్రామ ప్రజలు అనారోగ్యాలకు గురయితే అధికారుల సూచన మేరకు లక్షలు ఖర్చు చేసిన దాన్ని శుద్ధి చేశామని,మంచినీటి మోటర్ కాలిపోతే,గేట్వాల్లు పగిలితే,బ్లీచింగ్, తదితర పనులను అప్పులు చేసి గ్రామానికి సేవ చేస్తున్నామని, పనిచేసిన వాటికి బిల్లులు చెల్లించాలంటూ ఎంపీఓను ఎన్ని సార్లు వేడుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.ఈ సమస్యను త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని తెలియజేశారు. లేనియెడల మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని వారన్నారు.



## సీసీకెమెరాలను ప్రారంభించిన సర్పంచ్..

**ముత్తారం జూన్ 10(జనంసాక్షి**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం గ్రామంలో స్థానిక సర్పంచ్ పోతిపెద్ది కవిత సీసీ కెమెరాలను బుధవారం ప్రారంభించారు.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 9 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా సర్పంచ్ కవిత మాట్లాడుతూ సీసీ కెమెరాల వలన గ్రామ భద్రత పెరుగుతుందని, నేర శోధనలో సీసీ కెమెరాల ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఓడేడ్ గ్రామాన్ని 'క్రైమ్ ఫ్రీ' గా మార్చడానికి సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కెమెరాల పనితీరును ఎల్లవేళలా పరిశీలించాలని వాటి నిర్వహణ చూసుకోవాలని గ్రామ పాలకవర్గానికి సూచించారు.గ్రామంలో నిఘా నేత్రాలు ఉంటే భద్రత ఎక్కువగా ఉంటుందని, దొంగతనాలు, దోపిడీలు జరగకుండా కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.పలు ఘటనలలో సీసీ కెమెరా ఫుటేజ్ ఎంతో కీలకంగా మారిందని వివరించారు..ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్ పంచాయతీ కార్యదర్శి బుర్ర రాజేందర్,ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్,ఏ ఎస్సై దేవేందర్,వార్డు సభ్యులు పూదరి స్వప్న, కొలిపాక లక్ష్మి, పోలేవేన రవళి, నారెడ్ల రమేష్, దాసరి దామోదర్, జిపి వో కుమారస్వామి, బి ఎల్ వో లు రెడ్డి రజిత, మధుమతి, శిరీష, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నారాయణ రావు, ఆశా వర్కర్స్ సుజాత, సరిత తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లో సేఫ్టీ పద్ధతిని ఉపయోగించాలి నిర్లక్ష్యం వహించదు

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చొప్పదండిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అరైవ్ అలైవ్, రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రోడ్డు సేఫ్టీ ఐజీ రమేష్ నాయుడు, సీపీ గౌష్ ఆలం. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**చొప్పదండి ,జూన్ 10 (జనం సాక్షి):**
యువత చెడు వ్యసనానికి బానిసలు కాకుండా రోడ్డు ప్రమాదాలు చిన్నచిన్న తప్పిదాలు చేయకుండా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని రోడ్ సేఫ్టీ, రైల్వేస్ ఐజి రమేష్ నాయుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సిపి గౌస్ అలాం లు పేర్కొన్నారు. బుధవారం చొప్పదండి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమల్లో భాగంగా 14 వార్డుల కు సంబంధించిన సభలలో. చొప్పదండి లోని జి .ఆర్. ఆర్. గార్డెన్ లో నిర్వహించిన ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో ఉద్దేశించి వారు మాట్లాడారు. సహజ మరణాల తర్వాత అత్యధికంగా మరణాలు కోల్పోయేది రోడ్డు ప్రమాదాల వల్లనే నని, తెలంగాణ రాష్ట్రంలో సగటున 7వేలకు పైగా మంది మరణిస్తున్నారని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఒక కుటుంబంలో వ్యక్తులను కోల్పోతే ఆ కుటుంబం అంతా ఆగం అయిపోతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో వెళ్లేవారు తప్పనిసరి సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. చొప్పదండి పట్టణంలో రోడ్డు పనులు జరుగుతున్నాయని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా వాహనాలపై వెళ్ళాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం, పోలీస్ శాఖ అందించే ట్రాఫిక్ రూల్స్ను పాటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రమాదాల నివారణపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారని, అందులో భాగంగానే ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రోడ్ సేఫ్టీ కార్యక్రమాలపై సభలు సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొని ప్రమాదాల నివారణకై కృషి చేస్తున్నారని తెలిపారు. గంగాధర మండలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన వాహనంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఆదర్శంగా తీసుకొవాలని ఐ జి రమేష్ నాయుడు, సిపి గౌస్ అలాం కోరారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరిగినప్పుడు సంఘటన స్థలంలో ప్రమాదం జరిగిన వ్యక్తిని కాపాడి ఆసుపత్రికి తరలించే వారిని రహవీర్ గా గుర్తిస్తామని అన్నారు. ప్రభుత్వం నుండి వారికి రూ. 25 వేల పారితోష్కం అందిస్తామని తెలిపారు.




రహవీర్ కు ఎంపికైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను ఐజి, సిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రోడ్డు సేఫ్టీ కోసం 140 మందికి హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఏసిపి విజయ్ కుమార్, సీఐ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి, గంగాధర ఎస్సై వంశీకృష్ణ, రామడుగు ఎస్ఐ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత- శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస- గంగయ్య, మున్సిపల్ కమిషన్ నాగరాజు, తాసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాలరావు, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, మహిళలు, విద్యార్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కల్దుర్కిలో మహిళా మండలి భవన నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్

**బోధన్, జూన్ 10 (జనంసాక్షి) :**
బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో బుధవారం 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న మహిళా మండలి భవన నిర్మాణ పనులను సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామంలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో భాగంగా డ్వాక్రా మహిళలు సమావేశాలు నిర్వహించేం దుకు మహిళా మండలి భవనం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. పనులను త్వరితగతిన చేయడంతో పాటు నాణ్యతతో చేపట్టాలని సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి సహకార సంఘం చైర్మన్ గింజుపల్లి శరత్, మాజీ సర్పంచ్ ప్రకాష్ పటేల్, పంచాయతీరాజ్ ఏఈ లిఖిత, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

